మావో-సే-టుంగ్: స్వరూప స్వభావాలు

వ్యక్తిపూజావిషయంలో ఈరోజున హిట్లర్‌తో సమానంగా వుంటున్న చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ మావో-సే-టుంగ్ గురించిన రేఖా చిత్రం ఇది.

"మన ప్రపంచంలో, భయం, కోపం, ఉత్సాహం, ఆత్మవంచన, యివితప్ప మరో విధమైన మనస్తాపాలు ఏవీ వుండవు. మిగతా వాటన్నిటినీ మనం వాళ్ళనం చేయాల్సింది. భార్యనిగానీ, బిడ్డనిగానీ, స్నేహితునిగానీ ఎవరినీ నమ్మటానికి ఎవ్వరూసాహసించలేకుండా వుండటం..... అప్పుడే జరుగుతున్నది. భవిష్యత్తులో భార్యలు వుండరు; స్నేహితులు వుండరు కోళ్ళ దగ్గరనుంచి కోడి గుడ్లను తీసుకుపోయినట్లుగా, పిల్లపుట్టగానే తల్లినుంచి ఆ బిడ్డను వేరుచేస్తారు——బంధుప్రేమలు వుండవు."

ఇరవై సంవత్సరాల తర్వాత—"1948" లో సంఘం ఏస్థితిలో వుండబోయేదీ ఊహిస్తూ, జార్జి ఓర్వెల్, ప్రఖ్యాతి వహించిన తన పుస్తకంలో యిలా వ్రాశారు:

అయితే, శ్రీమావో-సే-టుంగ్ ధర్మమా అంటూ, ఈ ఊహాకల్పిత ప్రపంచం చైనా ప్రజా రిపబ్లిక్‌లో నిజ స్వరూపం దాలుస్తున్నది.

చైనాలో ఈనాడు ప్రజలు మావో-సే-టుంగ్ అడుగుజాడలలో నడుచుకోవాలి, అతడు చెప్పినట్లేచేయాలి, అతడు చెప్పినదాన్నే నమ్మాలి. ప్రజానడవడిని గురించి నిబంధనలు యేర్పాటు చేశారు. వీటికి వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తించారంటే అతన్ని శిక్షించటం జరుగుతుంది. దేశంలో వలుమూలలా గూఢచారులు పని చేస్తుంటారు. వీరిచుంచి తప్పించుకోటం దుర్లభం. అందుచేతనే తాను ప్రేమతో చూచేవారి ప్రేమకంటే కామెర్లు యొక్క మంచితనాన్ని పొందటానికే ప్రతివాడు ప్రయత్నిస్తాడు.

ఫలితప్రేమయ్యా అంటే, భయంకరమైన పరిపాలన. ఒకరిపైన మరొకరికి విశ్వాసం లేక పోవటం. ప్రతివారు రెండవ వానిని అనుమానంతో చూస్తుండటం.

ఈ పరిస్థితికి బాధ్యులెవరు? శ్రీమావో-సే-టుంగ్ యిందుకు బాధ్యులని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఈ "గొప్పవ్యక్తి"ని గురించి మనం తెలుసుకుందాము.

ఇప్పటికి 70 సంవత్సరాల క్రిందట 1893 డిసెంబరు 26 న మావో, హోనాన్ రాష్ట్రంలో షావోషాన్ గ్రామంలో జన్మించాడు. ఐదు సంవత్సరాల వయస్సుపటి నుంచీ గూడా యితనికి కర్రిమశిక్షణ అంటే గిట్టేదికాదు. మావో జీవిత చరిత్రను వ్రాసిన ఎమిలియానో అన్న కమ్యూనిస్టు, తన గ్రంథంలో ఈ విషయాన్ని తెలిపారు. ఐదేళ్ళ వయస్సుపటినుంచీ మావో తన తండ్రిని వ్యతిరేకిస్తుండేవాడని అతడు తన పుస్తకంలో వ్రాశాడు మావో సోదరుల్దిరు. అతని సోదరి అతన్ని అనుసరించి, తండ్రిలో పోట్లాడుతుండే వారట.

స్కూలులోగూడా మావో ఛాన్సు వదిలి పారిపోయేవాడట. కన్ఫ్యూషియస్ ఎనలెక్ట్స్‌ను, వాలుగు మహాకావ్యాలను బోధించే అధ్యాపకుడు విద్యార్థులలో కర్రిమశిక్షణను అమలు పరచటం, ఆ క్రమశిక్షణను తప్పినవారిని దండించుటమే అందుకు కారణం.

ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలో ప్రవేశించి పనిచేస్తున్నపుడు గూడా మావో పార్టీలో ఉన్న అధికారుల ఆదేశాలనుగానీ కోమింటరన్ ఆదేశాలను గూడా పాటించ్చి వారుకూడు పార్టీ విధానాలను అనుసరించక అతడు తనంతట తనే, దాన్ని వ్యతిరేకిస్తూ పని చేశాడు.

చైనాలో కమ్యూనిస్టులు పట్టణాలనే శ్రద్ధతో తీవ్రంగా కృషిచేసి, కార్మికులలో విప్లవం తీసుకు రావటం ద్వారా, సోవియట్‌లన్ని పెట్టుబడిదారీ విధానాన్ని ప్రతిఘటి లాలనీ కోమింటరన్ ఆదేశించింది మావో దీన్ని వ్యతిరేకించాడు గ్రామ ప్రాంతాలలో విప్లవం తీసుకు రావటంద్వారా కమ్యూనిస్టులు అధికారంలోకి రావాలనే తన విధానాన్నే ఆయన అనుసరించాడు.

మావో నిరంకుశ తత్వం కలవాడు కావటంతో, ఎవరైనా తనకు వ్యతిరేకిస్తే సహించలేడు. పరిస్థితులు గూడా ఈ విషయాన్ని రుజువు చేస్తాయి. పార్టీలోను, ప్రభుత్వంలోను ఉన్నత పదవులను ఆక్రమించిన డాక్టర్ హ్సా చింగ్-చెన్, "చెన్ ఇయర్స్ ఆఫ్ స్టార్లు" అన్న చైనాలో కార్మికులకన్న రైతులే ఎక్కువ బాధ్యత వహిస్తున్నారని చెప్పి, కెమోక్రాటిక్ లీగ్ సభ్యుడు లియాంగ్ మావోపై అసంతృప్తి వెలిగించాడు.

మావో వెంటనే మైత్రిభావనను తేలికలోకి లాక్కొని అతన్ని నిందించాడు. ఆ తర్వాత లియాంగ్ "ప్రజా శత్రువు" అయినాడు——రంగం నుంచి అంతర్ధాన మైనాడు

మావో టెటుంగ్ సిద్ధాంతాలను, పద్ధతిని వ్యతిరేకించిన వాడికి ఈ గతి పట్టుతుంది. మావో అనుయాయులకు తివితం పూలపాన్పువలె సుఖప్రదంగా వుంటుంది.

ఇందులో అతిశయోక్తి లేదు. కమ్యూనిస్టు వాయకులందరికీ కులాసాగా జీవనయాత్రం చేయటానికి మంచిమోటారు కార్లు వున్నాయి. చాలా సార్లు వారికి వాటిలో తమ పర్యటనని కూర్చోటానికి "మారతన సరులు" గూడా అభిస్తారు", "స్త్రీ సాహచర్యం విషయంలో అవసరమని నచ్చజెప్పాలి" అతని సమాధానం.

"రాత్రిపూట వచ్చి తలుపులు కొట్టటం" కార్యాచరణలలో ఒకటి. చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ విధంగా రాత్రిపూట వచ్చి తలుపు తట్టి, నేరం లేకుండానే వారంటులేకుండానే అరెస్టు చేసినవారు చాలా మంది వున్నారు వీరిలో చాలా మందికి ఆ తర్వాత నామాహింసలు పెట్టటం నిర్బంధ శిబిరాలకు పంపటం, లేదా వీరికి మరణదండన విధించటం జరిగింది

ఈ భయంకర పరిపాలన వలన మావోకు తన స్థానాన్ని బలపరచుకోటానికి సహాయపడింది. ఈ విధంగా నానాబాధలుపడుతూ, భయంతో వణికిపోతూ, దీర్ఘకాలంగా కాలం గడుపుతుండటంతో, చైనీయులుకమ్యూనిస్టుల దౌర్జన్యాలను గురించి చెప్పవలసి వచ్చినపుడుగొంతెత్తి మాట్లాడలేక పోతుంటారు.

మావో తప్పులు చేయడనీ, సర్వశక్తి వంతుడనీ సర్వజ్ఞుడు అన్న భావం కలిగించటానికి, చైనాలో వ్యక్తిపూజ శ్రద్ధగా పెంచుతూ వచ్చారు. నిర్దేశకులు, నవలా రచయితలకు, ఇంజనీర్లు, మొదలైన వారు అందరికి పలాపో యివ్వగల గొప్ప మేధావిగా మావోను గురించి ప్రచారం జరుగుతూవచ్చింది. రష్యాలో స్టాలిన్ వ్యతిరేక ఉద్యమం ప్రారంభించినప్పటికి, మావో స్తోత్రి ప్రియుల ఉత్సాహం తగ్గలేదు.

ఇటీవల జరిగిన ఒక సంఘటన, చైనాలో ఈ మావో ఆరాధన వున్నట్లు రుజువుచేయగలదు. చైనాలో మావో ప్రభుత్వం 1968 తో అంతం కాగలదని బౌద్ధమత గురువుగా యిదివరకు పని చేసి, కొద్ది కాలం క్రిందట క్యూటుంగ్ రాష్ట్రంలో ఒక కమ్యూన్‌లో ఒకరు ప్రకటించారు. ఇతన్ని అరెస్టుచేసి, మనిషి ప్రవర్తన సరిచేసే కార్మిక శిబిరాలకు పంపారు. ఇతన్ని గురించి ఇక విటామో లేదో తెలియదు.

శామ్యూల్ బంకర్

వాలి, అతడు చెప్పినట్లేచేయాలి, అతడు చెప్పినదాన్నే నమ్మాలి. ప్రజానడవడిని గురించి నిబంధనలు యేర్పాటు చేశారు. వీటికి వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తించారంటే అతన్ని శిక్షించటం జరుగుతుంది. దేశంలో వలుమూలలా గూఢచారులు పని చేస్తుంటారు. వీరిచుంచి తప్పించుకోటం దుర్లభం. అందుచేతనే తాను ప్రేమతో చూచేవారి ప్రేమకంటే కామెర్లు యొక్క మంచితనాన్ని పొందటానికే ప్రతివాడు ప్రయత్నిస్తాడు.

ఫలితప్రేమయ్యా అంటే, భయంకరమైన పరిపాలన. ఒకరిపైన మరొకరికి విశ్వాసం లేక పోవటం. ప్రతివారు రెండవ వానిని అనుమానంతో చూస్తుండటం.

ఈ పరిస్థితికి బాధ్యులెవరు? శ్రీమావో-సే-టుంగ్ యిందుకు బాధ్యులని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఈ "గొప్పవ్యక్తి"ని గురించి మనం తెలుసుకుందాము.

ఇప్పటికి 70 సంవత్సరాల క్రిందట 1893 డిసెంబరు 26 న మావో, హోనాన్ రాష్ట్రంలో షావోషాన్ గ్రామంలో జన్మించాడు. ఐదు సంవత్సరాల వయస్సుపటి నుంచీ గూడా యితనికి కర్రిమశిక్షణ అంటే గిట్టేదికాదు. మావో జీవిత చరిత్రను వ్రాసిన ఎమిలియానో అన్న కమ్యూనిస్టు, తన గ్రంథంలో ఈ విషయాన్ని తెలిపారు. ఐదేళ్ళ వయస్సుపటినుంచీ మావో తన తండ్రిని వ్యతిరేకిస్తుండేవాడని అతడు తన పుస్తకంలో వ్రాశాడు మావో సోదరుల్దిరు. అతని సోదరి అతన్ని అనుసరించి, తండ్రిలో పోట్లాడుతుండే వారట.

స్కూలులోగూడా మావో ఛాన్సు వదిలి పారిపోయేవాడట. కన్ఫ్యూషియస్ ఎనలెక్ట్స్‌ను, వాలుగు మహాకావ్యాలను బోధించే అధ్యాపకుడు విద్యార్థులలో కర్రిమశిక్షణను అమలు పరచటం, ఆ క్రమశిక్షణను తప్పినవారిని దండించుటమే అందుకు కారణం.

ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలో ప్రవేశించి పనిచేస్తున్నపుడు గూడా మావో పార్టీలో ఉన్న అధికారుల ఆదేశాలనుగానీ కోమింటరన్ ఆదేశాలను గూడా పాటించ్చి వారుకూడు పార్టీ విధానాలను అనుసరించక అతడు తనంతట తనే, దాన్ని వ్యతిరేకిస్తూ పని చేశాడు.

చైనాలో కమ్యూనిస్టులు పట్టణాలనే శ్రద్ధతో తీవ్రంగా కృషిచేసి, కార్మికులలో విప్లవం తీసుకు రావటం ద్వారా, సోవియట్‌లన్ని పెట్టుబడిదారీ విధానాన్ని ప్రతిఘటి లాలనీ కోమింటరన్ ఆదేశించింది మావో దీన్ని వ్యతిరేకించాడు గ్రామ ప్రాంతాలలో విప్లవం తీసుకు రావటంద్వారా కమ్యూనిస్టులు అధికారంలోకి రావాలనే తన విధానాన్నే ఆయన అనుసరించాడు.

మావో నిరంకుశ తత్వం కలవాడు కావటంతో, ఎవరైనా తనకు వ్యతిరేకిస్తే సహించలేడు. పరిస్థితులు గూడా ఈ విషయాన్ని రుజువు చేస్తాయి. పార్టీలోను, ప్రభుత్వంలోను ఉన్నత పదవులను ఆక్రమించిన డాక్టర్ హ్సా చింగ్-చెన్, "చెన్ ఇయర్స్ ఆఫ్ స్టార్లు" అన్న చైనాలో కార్మికులకన్న రైతులే ఎక్కువ బాధ్యత వహిస్తున్నారని చెప్పి, కెమోక్రాటిక్ లీగ్ సభ్యుడు లియాంగ్ మావోపై అసంతృప్తి వెలిగించాడు.

మావో వెంటనే మైత్రిభావనను తేలికలోకి లాక్కొని అతన్ని నిందించాడు. ఆ తర్వాత లియాంగ్ "ప్రజా శత్రువు" అయినాడు——రంగం నుంచి అంతర్ధాన మైనాడు

మావో టెటుంగ్ సిద్ధాంతాలను, పద్ధతిని వ్యతిరేకించిన వాడికి ఈ గతి పట్టుతుంది. మావో అనుయాయులకు తివితం పూలపాన్పువలె సుఖప్రదంగా

బెడిసి కొట్టిన ఆదర్శాలు

రాజు. శేఖరం లా చదువుతున్నరోజు లవి. పైభాగులో డాబా గార్డెన్సు ప్రాంతంలో రెండుగదులు తీసుకుని ఉంటూండేవాళ్ళు.

పక్క భాగంలోనే శేషయ్య మేష్టరు గారుండేవారు. ఆయనది కేరళ అయినప్పటికీ ఆంధ్రలోనే స్థిరపడిపోయారు. రోజు రోజుకు పెరిగిపోయే ధరలు—యింటినిండా చిన్నా పెద్దా అంతా పది మంది ఆయనకు వచ్చే నెల జీతంమీద గడవాలి.

వీళ్ళ అవసరాలూ శేఖర్ ఆలోచించేవాడు, పెళ్ళి చేసుకున్నంత మహాపాపం మరొకటిలేదనీ, అతనిదంతా అదొక తరహాలానే చాలా సరదాగా ఉంటే వాడు, స్నేహానికి ప్రాణం యిసాడు. అందుకే శేఖరం రాజు హృదయంలో శాశ్వతంగా స్థిరపడి పోయాడు

సుగుణ శేషయ్యగారి కూతురు. ఆయన సంతానంలో నల్లా పెద్దది, ఆయన గుండెలమీద కుంపటిలాగా!

ఎప్పుడయినా తీరిక సమయంలో వీళ్ళ గదిలోవచ్చి తనబాధ వెళ్ళబోసుకునేవాడు శేషయ్య మేష్టరుగారు.

"మేష్టరుగారూ ఆపరేషనుచేయించుకోకూడదండీ" అని పలవో యిల్లాడు శేఖరం.

ఆయన నిర్వికారంగా నవ్వేసి ఊరుకున్నాడు "అంతా ఈశ్వరేచ్ఛ!" అన్నట్టు.

తొమ్మిదో కాన్పుకు సిద్ధంగాఉన్న దాయన భార్య! ఆడాయం తక్కువ కాబట్టి ఎక్కువ! ఆ తండ్రి ఏంచెయ్యగలడు యింతమందిని ఎట్లా పోషించగలడు, యీడువచ్చిన పిల్ల యింట్లో పెళ్ళికి ఎదిగి కూచున్నది.

"ఆ కుటుంబంపట్ల సానుభూతి చూపడం తప్ప తను ఏం చెయ్యగలడు. యిటువంటి కుటుంబీకులు ఎన్ని లక్షల మంది యీ శ్రేయోరాజ్యంలో నరకయాతనలు పడుతున్నారో గమనించే దెవరు!" యిదీ రాజు భావ.

ఒకరోజున శేఖరం సినిమాకు వెళ్తే రాజు ఒక్కడే గదిలో ఉన్నాడు చదువుకుంటూ.

శేషయ్య మేష్టరు గదిలోకి వచ్చాడు శేఖరం పడిజాబూ!'

'సినిమాకు వెళ్లాడండీ' అని సమాధానమిచ్చాడు రాజు,

'యివ్వాళ మా అయిదో అబ్బాయి పుట్టినరోజు. అందుకని యింట్లో పస్తో చేశారు. అసలు ఉదయమే మిమ్మల్ని పిలుద్దామనుకుంటూనే మర్చిపోయి స్కూలుకు వెళ్ళాను. మతిమరుపు ఎక్కువయి పోయింది బాబూ ఈమధ్య' అని వెళ్ళిపోయాడు.

పదినిమిషాలు పోయాక, ఒకవళ్ళెం మీద అటుకప్పి తీసుకువచ్చి గదిలో ఒక పక్కగా పెట్టి నిలబడింది సుగుణ.

ఆమె ఆ గదిలోకి రావటం అదే మొదటిసారి అవడంచేత రాజు కంగారు పడ్డాడు. "ఎదురుండి అవన్నీను, మీ అన్నగారికి మరీ చాదస్తం' అన్నాడు రాజు. అతను అన్నమాటలకు సమాధానంగా "పరవాలేదు తీసుకోండి" అని అంటుదేమోననుకున్నాడు. కాని అటువంటిదేమీ జరుగలేదు.

ఆమె నించున్న చోటునుంచి కదలలేదు. నిరీక్షగా ఆమె మొహంకేసి చూసిన రాజు ఆశ్చర్యపోయాడు. సుగుణ పడుస్తోంది! కారణం తెలీదు!!

అసలు ఆమెకు అంత దగ్గరగా చూడటం కూడ యిదే మొదటిసారి. అతని ఆలోచనలు పరిపరివిధాల పోయినయి.

ముందర మేష్టారువచ్చి తనుటంటరిగా ఉన్నట్టు తెలుసుకున్నాడు. ఆ తర్వాత

కథానిక

పలహారం యిచ్చిరమ్మని కూపుర్చి పంపారు తీసుకువచ్చి నామె వెళ్ళిపోకుండ గదిలో నిలబడి పడుస్తున్నది. యిక్కడికి వచ్చి దుఃఖపడాల్సిన అవసరం ఏమిటి? తన సానుభూతి ఆమె కెందుకు?"

'మీ నాన్నగారేమయినా అన్నారా! ఎందుకు పడవడం!' అడిగాడు రాజు.

'నాన్నకాదు ఆయన,పితృవాత్సల్యం ఏ కోశానయినాకాంక్షలేని ఇంత నీచమయిన పనికి పురికొల్పు శాడా ఏ తండ్రి అయినా!'

'ఏమిటి! మీరు చెప్పేది నిజమా! అయోమయ గా అడిగాడు రాజు

'ముమ్మాటికీ నిజం' ఆయనకు కాన అనిపించి డబ్బు కీలం పోయినా పరవాలేదు.

అదిరి పడ్డాడు రాజు.

పెట్టెలో పది రూపాయల కాగితం తీసి ఆమెకుయివ్వబోయి మనస్కరించక గదిలోనుంచి బయటకు వచ్చి మేష్టరుగారి కోసం వెళితాడు, యింట్లో ఒక మూల చాపమీద పడుకుని ఉన్నాడు. పక్కనే భార్య కూచునిఉంది. మిగతా పిల్లలందరూ చిందర వందరగా నేలమీద పడుకుని నిద్రపోతున్నారు.

'మేష్టరుగారూ' అని రాజు పిలిచిన పిలుపున గబగబ బయటికి వచ్చాడు ఆయన, తాము మాట్లాడుకునేమాటలు ఆయన భార్యకు వినపడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆయన్ను వీధిలో దాకా తీసికెళ్ళాడు.

'డబ్బు కావాలని అడిగితే నేను యిచ్చేవాడినే గదండీ; యింత వయస్సు వచ్చింది మీకు ఎంతోమంది పని వ్యాపారాలకు నీతులు గరపవలసిన మీరే యింత బైచ్యానికి పడిగడతే యిక మిగతావారి విషయం ఏమిటి! పెళ్ళి కావలసిన పిల్లను మీకు డబ్బు సంపాదించే సాధనంగా ఉపయోగించదలుచుకున్నారా! లేలం విలువ డబ్బుతో తూచగలరా మేష్టారూ! అదిపోతేయింకా స్త్రీగాని పురుషుడుగాని జీవించిఉన్నా జీవచ్ఛవమేగాని మనిషిగాతిరిగి మాత్రం ప్రయోజనం ఏముంది చెప్పండి. అంతకంటేము ప్టిఎత్తుకుంటే గౌరవంగదండి! దయచుంచి యికమీదట అటువంటిప్రయత్నం చేయకండి మీరు తొందర పడినా సుగుణ తొందర పడలేదు. అది గమనించండి. యింత వయసువచ్చి మీరు తెలుసుకోని ఎంతోవిలువయిన విషయం ఆమె తెలుసుకుంది వయసుకు చిన్నదయినా!....అందుకు ఆమెనుఅభినందిస్తున్నాను....యిదిగో ఈ పదిరూపాయలు తీసుకోండి! దీనితో మీ అవసరాలు తీరకపోయనికాదు...." ఆవేశంతో రాజు తన గదిలోకి వచ్చేశాడు. గదిలో సుగుణ లేదు. ఆమె తెచ్చిన పళ్ళెంమాత్రం అక్కడే ఉన్నది.

శేఖరం ఎప్పుడు వస్తాడా అని ఎదురు చూస్తూ కూర్చున్నాడు. అరనుకాగానే జరిగినదంతా చెప్పాడు.

'సుగుణ నిష్పలాంటిది' అని తన అభిప్రాయం వెలిబుచ్చాడు శేఖరం.

అప్పటినుంచి క్రమక్రమంగా రాజు హృదయంలో స్థానం ఏర్పరచుకున్నది సుగుణ. శేషయ్య మేష్టారు వస్తూతా మంచివాడేగాని పరిస్థితుల ప్రాబల్యానికి లొంగిపోయాడు. దరిద్రమనేది ప్రపంచంలో అన్నిటికంటే చెడ్డది. ఎంతటినీచమయినపనయినా చేయిస్తుంది. ఆయనకు తను హితోపదేశం చేసిన మాటలుంచీ అంత తరచుగా మాట్లాడటంలేదు. కోపం చేత నేమో నడుచువ్వాడుగాని అది కేవలం అజ్ఞచేత నేనని తర్వాత తెలిసింది.

సుగుణ యెడల ప్రేమానురాగాలు ఎంతవరకు అభివృద్ధి అయినాయంటే ఆమెనుతప్ప ఇంకవరినీ వివాహంచేసుకో కూడదనే నిశ్చయం దాకా వచ్చాడు రాజు. ఈ సంగతి తెలిసిన అతనిమిత్రులు అభినందించారు. శేఖరం....రాజు చేయబోతున్న పనిని మనస్ఫూర్తిగా పొగిడాడు.

రాజు తండ్రి ఈ వార్తవిని విలను అవతారం ఎత్తాడు.అయినా చలించలేదు రాజు. శేఖరం కాయకారం నడిపి చూశాడుగాని ఫలించలేదు. పైగా అతనివల్లనే తన కొడుకు ఇలాంటి పెడతోవన నడ్డాడని నిందించాడు. అమాయకుణ్ణి చేసి పాళ్ళబ్బాయిని వలలో వేసుకుని బలవంతాన తన కూతుర్ని యిచ్చి పెళ్ళిచేయటానికి సూస్తున్నాడని ఆ మళయాళపు రాక్షసిమీద చావా పేస్తానని చెంపలేసాడట రాజు తండ్రి.

ఎంతగొడవజరిగినాకాలాను సుగుణతో పెళ్ళిరుస్తంగా జరిపించాడు. శేషయ్య మేష్టారూ మిత్రులూ కలిసి.

'ఆదర్శ ప్రాయమయినది మీ వివాహం.'

'ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలి.'

'కట్నాలపిచాశాన్నుండి మధ్యతరగతి కుటుంబీకులను కాపాడటానికి నేటి యువకులంతా పూనుకోవాలి.'

మొదలయిన నినాదాలు కోలాహలం మధ్య వారి వివాహం జరిగిపోయింది

అదంతా స్వప్నం! నేటిది యదార్థం! మిత్రుడు శేఖరానికి

* * *

డబ్బుతో సుఖాన్ని కొనుక్కోలేమని నువ్వు అప్పుడప్పుడు అంటూ ఉండేవాడివి అది అతిశయాలా నిజం! యీ పది సంవత్సరాలనుంచీ నా తెలివితేటలు ప్రయోగించి చాలాడబ్బు గడించాను, యింకా గడిస్తాను యిప్పటి నా ఆర్థిక స్థోమత నీకు బాగా తెలుసు....కాని....నే ననుభవిస్తున్న జీవితం నిస్సారంగా ఉన్నది మాయింట్లో నౌకరు కుర్రాడికి ఎప్పుడయినా దయతలచి ఐ షీ సుగా పావలా పైసలుయిస్తే వాడి ముఖం సంతోషంతో విప్పారి ఎంతో తృప్తిని అన దాన్ని కనపరుస్తాడు అటువంటప్పుడు నాకు నిజంగా ఈర్ష్యకలుగుతుంది పావలాతో వాకనుభవించబోయే దక్షిణ కానందమేఅయినా అప్పటిసంతోషం అనిర్వచనీయ మయినది....

నా సంపాదనతోనే వారు వచ్చిన పద్ధతిలో బంగళా కట్టించాను దట్టూ పూలతోట వేయించాను తోటలోని పూలు విరగబూచి నన్నుచూసి వెక్కిరిస్తున్నాయి....సుగుణను ఏ పరిస్థితుల్లో వివాహం చేసుకున్నానో నాకుతెలుసు! నేను చేసిన పనిని మా బంధువరంతా ఎవ్వరూ హర్షించకపోయినా, ఆదర్శ ప్రాయమయిన ఒక పని చేయగలిగాననే సంతృప్తి చెందాను కట్టుబట్టలతో బయటికి వచ్చేశాను.

సుగుణకోసం ప్రపంచంలో ఏ శక్తి నయినా సరే ఎదిరించడానికి సిద్ధపడ్డాను యిప్పటికయినా నాలో ఆమె యెడల ప్రేమ తగ్గిందని అపోహపడనక్కరలేదు.

పాప పనిపాప్పదయం, ముఖలోని అమాయకత, అది మాట్లాడే వచ్చీరాని మాటలు-యివే నాకు కొంతలో కొంత ఊరట కలిగిస్తూంటాయి అప్పుడప్పుడు. యిప్పుడు నేనున్న పరిస్థితిల్లో పాపే లేకపోతే నేను ఏమయి పోయేవాడినో తెలీదు. పాపకోసమే జీవిస్తున్నాను; సంపాదిస్తున్నాను. అసంతృప్తి,అసహనం అశాంతితో బాధపడుతున్నా నేను ఇంతకంటే ఏమి వ్రాయను! వీలుచూచుకుని ఒకసారి వస్తే హృదయంవిప్పి మాట్లాడుకుందాం. నీ రాకకు ఎదురుచూచే నీ....

రాజు.

లాయరు రాజు ఉత్తరం వ్రాయడం ముగించి కుర్చీలో వెనక్కు వాలాడు

'సాన్నా! అమ్మవిస్కిట్టుపెట్టమంటే కొట్టింది!' ఏడుస్తూవచ్చిన పాపను ఎత్తుకుని ఒడిలో కూచోపెట్టుకున్నాడురాజు ఎవరితోనో గట్టిగా మాట్లాడుతోంది సుగుణ.

నిట్టూర్చాడు రాజు. వాచీ చూచుకున్నాడు. కోర్టుకువెళ్ళ టయిమయింది పాపను ఎత్తుకుని అలమారదగ్గరకు తీసుకెళ్ళి డబ్బాలోని బిస్కెట్టు తీసి ఆమెకు ఇచ్చాడు.పాప చంకదిగి భయంభయంగా వెళ్ళి ఒక మూలకూచుంది బిస్కెట్లు తింటూ.

యింకా హోటలునుంచి కారియరు వచ్చినట్టు లేదు. గబగబ బట్టలు వేసుకున్నాడు. పెద్దుడోలోని కారు బయటకు తీశాడు.గేటులోంచి బయటకు రోడ్డు మీదకు వచ్చేప్పటికి వెనకనుంచి పాప పడుపు వినపడింది.

రాజు కారుదిగి లోపలికి వచ్చాడు.

'అమ్మ పుళ్ళీ కొట్టింది' ఏడుస్తూనే చెప్పింది పాప.

భోజనం చెయ్యకుండ కోర్టుకు వెళ్ళవలని వచ్చిందన్న కోపంతోపాటు వని పిల్లను అరవసరంగా కొట్టిచంపుతున్నందుకు మరీ కెచ్చిపోయాడు. కనకనుస లాడుతూ తిరువాలోబట్టలనిర్దుతున్నట్టు నటిస్తున్న సుగుణను చెంపమీద కసితీరా కొట్టి, పాపను ఎత్తుకుని తీసుకుపోయి కాటులో తన ప్రక్కన కూచోపెట్టుకుని కోర్టుకు వెళ్ళిపోయాడు.

సుగుణ అప్పటికి అతనితో మాట్లాడే వారంరోజులు దాటింది. తను కొట్టిన దెబ్బకు కిక్కురుమనలేదు! ఎందుచేతనో ఆమె అలా కనుమరుగుపోయింది. యింత మార్పుఆమెలో కలుగుతుందని ఎన్నడూ ఊహించలేదు.

కోర్టు ఆవరణలో కారును నిలిపి పాపను ఎత్తుకుని వెయిటింగురూములోకి వెళ్ళి కూచున్నాడు రాజు — పాపను ఒడిలో కూచోపెట్టుకుని.

పాప పదేపదే ప్రశ్నలు వేస్తున్నది వినుక్కోకుండ అన్నిటికి సమాధానం చెబుతున్నాడు.

ఇద్దరుముగ్గురు జూనియర్ లాయర్లు పాపను గురించి అడిగారు—ఆమెను కోర్టుకు తీసుకురావలసిన కారణం ఆరా తీయాలని.

'పాప పసేదో మీరు చూచుకోండిస్లీజ్! అనవసర విషయాలు మీ కెందుకు!' అన్నాడు రాజు.

సరదాగా అడిగిన ప్రశ్నకు యింత పెడసరంగా సమాధానం చెబుతాడని ఊహించని లాయర్లు వెళ్ళబోయి—తర్వాత ఏదో కుంభకోణం ఉండాలని సమాధాన పడ్డారు.

పాప పనిపోనీమో గొడవ చేస్తూంటే ఎత్తుకుని రాజు బయట వరండాలో వాసీపు తిప్పి తిరిగి రూములోకి వెళ్ళే సమయానికి అక్కడపరిన లాయర్లంతా పెద్దగా నవ్వుకుంటున్నారు....రాజును చూడగానే ఆపేశారు.

చీమలు పాకినట్లయింది రాజుకు—"పశ్చాత్తాపం తెలియని మనుషులు!" అనుకున్నాడు.

లంచి టయిములో హోటలుకు వెళ్ళి భోజనంచేసివల్చారు ఇద్దరూ సాయంత్రం దాకా ఎలాగో కాలక్షేపంచేసి ఇంటి దారి పట్టాడు.

సుగుణకు యి తవరకు తను పలోవమూ చెయ్యలేదు తనకు చెప్పికొంత, చెప్పకకొంతా చాలా డబ్బు వస్తువులు బట్టలు తండ్రికి చేరవేస్తున్నా గనేమీ అనలేదు ఆమెకు కష్టంగా ఉన్నదని పించిన ప్రతి పనినీ తప్పించడానికి మనుమలున్నాడు యిప్పుడు.వంట చేయక్కర్లేదు వంటమనిషి చేస్తుంది. ఈమధ్య ఆమెతో పోట్లాడి మాన్పించేసింది—హోటలునుంచి కారియరు వస్తున్నది తృప్తిగా. సుగుణకి యింటిని గురించి చేయవలసినవనే లేకపాలు! యింతసుఖం అనుభవిస్తున్నా ఆమెతో ఎందుకో యిరవయినాలుగ్గంటలూ చిరాకు భర్తమీద నిర్లక్ష్యం కన్నకూతురుమీద కనీ.

వారం ప్రతీరా సంగతి మామగారికి ఉద్యోగం అయిపోతుందట త్వరలో అరుగుబాటు కష్టంగా ఉందట అదుచేత అక్కడ కాపరం ఎత్తేసి కూతురిదగ్గరే వచ్చి ఉందామని వాళ్ళ ఉద్దేశమట ఒక నెల రోజులలో అంతా వచ్చేస్తారని

"మారుతి"

అదేదో పర్వ సామాన్యమయిన విషయమయినట్టుగా చెప్పింది సుగుణ.

తనతో సంప్రదించకుండ, కనీసం తనకు తెలియకుండా అందరూ కలిసిఒక నిర్ణయానికి రావడం రాజు అభిమానం దెబ్బతిన్నది. దానిమీద సుగుణను దురుసుగా మాటలు అనవలసి వచ్చింది.

'వాళ్ళంతా యిక్కడికి వచ్చేబదులు నెల నెలా కొంతడబ్బుగా పంపిస్తాను అక్కడేఉంటే మంచిది' అని తన ఉద్దేశ్యం చెప్పాడు

సుగుణకు అది వచ్చలేదు. వాళ్ళేమీ గతిలేకరావటంలేదు. మీకుయిష్టంలేదని తెలిస్తే అసలు రారు. మీరేమీ ధర్మంగా వాళ్ళకు డబ్బు పంపనక్కర్లేదు అంది.

అసలు అడజాతే అత అనిపించింది రాజుకు, ఆ పటాలమంతా యిక్కడ దిగితే తన జీవితమంతా వాళ్ళనే పోషించాలి, పిల్లల చదువులు, పెళ్ళిళ్ళు—ఎంత కలిగిన వాడయినా—అనవసరమయిన వాడర బండీ నెత్తిన వేసుకొని భరించడం కష్టం అయిన వాళ్ళతోపని డబ్బుపోయి శనివట్టినట్టు.

యివన్నీ అర్థంచేసుకునే పరిస్థితిలో లేదు సుగుణ ఎక్కువ చదువూ-గొప్ప అందమూ లేకనోయినా-అప్పటి ఆమె పరిస్థితికిలాలివడి ఆసామాన్యుడు ప్రేమగా మారి—ఆమెను వివాహం చేసుకున్నాడు ఐశ్వర్యమదం యిప్పుడామె కళ్ళు పూర్తిగా కప్పివేసింది.

యిప్పుడెన్ని అనుకుంటే ఏంలాభం! అంతా గత జలసేతు బంధనం.

కారిలో పెద్దహోటలు ముందు కారాపి లోపలికి నడిచాడు పాప చెత్తుకుని.

కాఫీ తాగున్నంతసేపు ఆలోచలు పరుగెత్తుతునే ఉన్నయి పాపను చూస్తే జాలేస్తుంది. దానికి అమ్మంటే భయం ఉను దగ్గరు లేకపాలు ప్రపంచాన్నే మరచిపోతుంది. తల్లి ప్రేమకు కూడ నోచుకోని పాపకు అటువంటి తల్లిఉంటే యేం లేకపోతేనేం. అక్కర్లేదు! ఆమె తోవ ఆమె చూసుకోవడం మంచిది వెళ్ళిసొమ్మని చెప్పేస్తాను కాదు....చెప్పను....చట్ట ప్రకారమే కెగతెంపులు చేసుకుంటాను, అంతకంటే గత్యంతరం లేదు!

ఈ ఆలోచనలతో నుదుటిమీద పట్టిన చెమట తుడుచుని, పాపను తీసుకుని—లేచి బిల్లు చెల్లించి-కారులో యింటికి బయలుదేరుతున్నాడు;

రాత్రింతాఆలోచించాడు. ఉదయం భోజనం చెయ్యకుండ వెళ్ళాడు తను—ఆ విషయమయి అడుగుదామన్నతలంపే లేదు సుగుణకు.

మర్నాడు లేవడమే ఆలస్యంగా లేచాడు తలంతా భారంగాఉంది. కాలకృత్యాలు తీర్చుకు వచ్చేటప్పటికి బల్ల మీద ప్లాస్కులో కాఫీ పెట్టిఉంది.

సాన్నా అంటుంటే కాఫీ ఉంది తాగు నేనూ యింకా తాగలే యిద్దరం తాగుదాం! అన్నది పాప

రాజు పానను ముద్దాడాడు.గ్లాసులో కాఫీపోసి ఆమెకు జాగింలాడు

అక్రమలాభారన నిషేధ బిల్లుకు రాష్ట్రపతిఆమోదముద్ర

న్యూఢిల్లీ నవంబర్ 9 (పిటిఐ)

పశ్చిమ బెంగాల్ అక్రమలాభార్జన నిషేధబిలుకు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించింది.

అక్రమ లాభార్జనకు పూనుకొన్న వర్తకుని నిర్బంధనల్నీ స్వాధీన చేసుకోవడానికి ప్రసుత్యానికి ఈ బిల్లుద్వారా అధికారం దత్తమౌతుంది.

33 వ..... వారం!
రీగల్ ౮ కి
2 6 9.45

లవకుశ
(సంపూర్ణ రంగుల చిత్రం)

33వ వారం రాజరాజేశ్వరి-వరంగల్
6వ వారం వాగేశ్వర్-కొత్తగూడెం
5వ వారం భారత - కరీంనగర్
4వ వారం: శ్రీకృష్ణ - సూర్యాపేట
3వ వారం: సిటీటాకీసు రాయచూర్
ఫ్రమియా రిలీజ్

అందమైన నిర్మల్ కాంతారావు బసంతి = హుస్నాబాద్

నర్తనశాల
త్రిమహా భారతంలోని పరాటపర్వం
రోజు 3 ఆటలు :
2-30, 6-15, 9-30

శ్రీదేవి - వరంగల్

తెలంగాణ ప్రేమ
రోజు 3 ఆటలు :
2-30. 6-00. 9-30

4వ సంయుక్తవారం!
విఠల్ ప్రొడక్షన్స్‌వారి
గురుపును మించిన శిష్యుడు
డా॥ కృష్ణకుమారి. కాంతారావు. రాజనాల, రాజశ్రీ.
అశోక్ రాజేశ్వర్ లక్ష్మి
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్
రోజు 3 ఆటలు : 2 30. 6-00. 9 30
—పూర్ణా రిలీజ్—

రంగపతి

[గత పేజీ తరువాయి]

చూస్తే ఏమి చూడటం. అది కాదు సరైన చూపు. వాటి వెనుక ఏ మహాశక్తి నంకేతముందో, ఏ శక్తి నించలనంతో అది మానవుని ఆశను, విశ్రాంతిని అవధాన్ని ఇచ్చనూ పురికొల్పుతుందో దాన్ని తెలుసుకోవాలి. పాశ్చాత్య కవులు ప్రకృతిలోని యథార్థాన్నీ, భయ కరత్వాన్నీ, నిస్పృహతనూ చూచి దాన్ని ఉత్తేజితం చేస్తూ ఉంటారు భారతీయునకు ప్రకృతి తల్లి. పాశ్చాత్యునకు ప్రకృతి నవతల్లి. ప్రకృతిని ప్రేయసిగా చేసి పర్యించే ధోరణి కూడా పాశ్చాత్యులదే. భారతీయులు ప్రకృతిలో మౌనాన్ని, భయంకరత్వాన్ని, ఎప్పుడూ రెచ్చగొట్టలేదు. భారతీయుని మౌన ప్రకృతిలో నిర్జనారణ్యాలలోకూడా ఋషి ప్యాత్రలు ఉంటవి. అచ్చటి ఏకాంత ప్రదేశాల్లో లేళ్ళు తిరుగుతూ ఉంటవి. భగవచ్చింతనకు అనుకూలైన పవిత్ర ప్రదేశాలు అవి. సృష్టి భయంకరత్వంలో కూడా భారతీయునకు ఆనందం లభించుతుంది. పాశ్చాత్యుల సముద్రాల్లో తుపానులు రేగి సుడిగుండాలు తిరిగి ఓడల్ని చిల్లపిట్టుగా ముంచి వేస్తుంటే భారతీయ సముద్రంలో వెన్నుడు మెత్తని వాసుకునిపూల నెజ్జగా చేసుకొని పవళించుతాడు, ఆగాధమైన కల్లోలాఘాత జలధి పరిణాహంలో భారతీయ కవి పైకుంకాన్ని సృష్టించుకున్నాడు. ఫెళఫెళ మని అగ్నిజ్వాలలను రగిలించే దావాగ్నిని భారతీయుడు అమృతం చేసుకుని త్రాగాడు. ప్రబల ప్రళయాన్ని విసన కర్ర చేసుకున్నాడు.

"భారతీయ కవి ప్రతి ప్రకృతివస్తువులో నుండి ఆనందం సంగ్రహించుకుంటుంటే పాశ్చాత్య కవి ప్రకృతి భయంకరత్వాన్ని చూచి భయపడుతున్నాడు. భయపడిన వాడు పగదీర్చుకోవలెనను కుంటాడు. దానితో పెనుగులాట అదే పాశ్చాత్య కావ్యాల్లోని పెనుగులాట."

"మానవ జీవితమే పెనుగులాట,"

"మానవ జీవితం శాలకు నిబద్ధయాట."

"ఆటలో పురుష కారముండదు."

"ఆటలో ఆనంద ముంటుంది."

"జీవితం పగబట్టిన శాచుపాములా మనల్ని వెంటాడుతుంది. దాని కోరలు పీకి వేయాలి."

"దానికి నాగస్వరం వినిపించితే అది మన ముందు నాట్యం చేస్తుంది."

"మీరు తరంగాలలో బడి ఎదురీదనంటారు."

"తరంగం వచ్చినప్పుడు నేను మునుగుతాను ఆ తరంగం నంతోషించుతుంది. నేనూ స్నానం చేసి బయటికి వస్తాను."

"మానవునిలో విజిగీష కూడా ఉందని ఒప్పుకుంటారా?"

"విజిగీషే కాదు ముముక్ష కూడా ఉంది."

"మీరు ముముక్ష ఒడ్డున పడిపోతున్నారు."

"నాను నేను పోతున్నాను. మీరు యత్రం ఇంకా పైకి వెళ్ళకండి. చీకటి పడుతుంది. ఆకాశం బాగా లేదు. నేను వెళుతున్నాను. జాగ్రత్త" అంటూ అంభోనిధి ఊరు వైపుకు వెళ్లిపోయాడు. ఊ....అంటూ భగీరథమూర్తి కూతురుతో ఒక అడుగు ముందుకు వేశాడు ఆకాశం గర్జించింది మేఘాలతో ఆకాశం కాపురు కమ్ముకుపోయింది. భగీరథమూర్తి వెనక్కు తిరిగి చూచాడు. అంభోనిధి అప్పటికే వంతెన దాటాడు. పసన్నని దీపకాంతులతో వంతెన అవల ఉన్న ఊరు ఏదో అనంత చైతన్యపు ముఖద్వారంలా కనిపించుతుంది ఆ సాంధ్య కాంతుల్లో అంభోనిధి విలీనమైపోయాడు. వల్లని కారెనుము లాంటి ఒక సంబమబ్బు వచ్చి మెరుపు చురకలు రాచి తండ్రి కూతుళ్ళను నిలువెత్తు నీటి సంపులో ముంచివేసింది. దడిచాటు నించి చూచి చూడక బిందెడు నీళ్ళు గ్రుమ్మరించితే తడిసిపోయిన కోడిపిల్లలు వలె వాళ్లు ఆ వానలో తడిసిపోయారు. మూర్తి కోటు తడిసి రెట్టింపు బరువైంది. జూలీ పల్చని గౌనులోంచి ఆమె తెల్లని శరీరం మెరుపు మెరిసినప్పుడు తెల్లగా కనిపించింది భారత దేశపు ప్రకృతిమీద మూర్తికి మరొక్కసారి కోపం వచ్చింది. వెధవ ఋతుపవనాలు, వెధవమబ్బులు, సూచనలే వానలు సారంలేని వంటలు బూటుల్లోని నీళ్లు విండి కశాటుగా ఒక్కొక్క బూటు తాను వర్ణించిన ఒక చిన్న చెరువులాగా ఉంది. వాటిని విప్పి చేతో బట్టుకోవాలా, లేక అవల పారవెయ్యాలా? కొంతకు కొంత నయం. ఇప్పటికి ఊరంతా చీకటి పడిపోయింది. ఎవరూ చూడరు. వంతెనదాటి పెద్ద వీధిని రాకుండా పక్క వీధుల్ని పడి ఇంటికి చేరుకున్నాడు. భగీరథమూర్తి అనుకున్నాడు తాను ఉండాలంటే ఈ ఊరుకు ఎతో బాగుచేయవలసి ఉంది ఈ ఊరునే కాదు. ఈ ఋతుపవనాలను కూడా బాగు చేయాలి.

భగీరథమూర్తి ఇండియా వర్షంలో నాని తడిసి తెల్లవారేటప్పటికి జలుబున పడ్డాడు ఈ ప్రకృతిని దూషించాడు. ప్రకృతి తగిన శాస్తి చేసింది. నీళ్లల్లో ఉంటూ మొసలితో కలహం పెట్టుకున్నట్టు భారతదేశంలో ఉంటూ భారతియ వర్షాన్ని దూషించడమా! తనపగ్గర ఎన్నో ప్రాథమిక చికిత్సలున్నై. ఇదెంలా? దీని అస్తిత్వ మెంత? దీన్ని నిమిషాల మీద అడించే తెల్ల బిళ్లలున్నై తన వద్ద, భగీరథమూర్తి రోగాన్ని పోగొట్టడానికి శ్రీనివాసమ్మ మిరియాలు కొంతి మొదలైన వాటితో ప్రత్యక్షమైయేది. ఆమెను చూచి రోగం మరీ రెచ్చి పోయేది. పాతకాలం మనిషి అని ఆమెకు ఒక మినహాయింపు ఇస్తే ఆమె ఇంకా పొరవదీసుకుని హద్దుపద్దు లేకుండా వ్యవహరించుతుంది. చివరికి తన రోగంలో కూడా జోక్యం కలుగజేసుకుంటుంది. మనిషినిఓప్పుకొని ఆ మనిషి చేసే పనులు ఒప్పుకొన కుండా ఉండటం సాధ్యమా! కాని ఈ విషయంలో భగీరథమూర్తి గట్టిగా నిలబడ్డాడు. అతడు పొరపాటున ఏ మిరియాపు గింజనైనా వాసన చూశాడో అది అతని ఒక్కరోగానికే దెబ్బకాదు 2, 3 వందల సంత్సరాల నుండి వెల్లి విరిసి దినదినాభి వృద్ధి నొందుతున్న ఆధునిక పాశ్చాత్యా నిశ్చయ రోగ శాస్త్రానికే తలవపు. వైద్యశాస్త్రాలు ఎత చాకచక్యంగా వృద్ధి నొందు తున్నవో రోగాలూ అంత చాకచక్యంగా వృద్ధినొందు తున్నై పిల్లి పట్టుకొనడానికి ఎన్ని మెలకువలు నేర్చుకుంటుందో తప్పించు కోవడానికి ఎలుకా అన్ని మెలకువలు నేర్చుకుంటుంది. భగీరథ మూర్తి జలుబు నాలుగు రోజులు పోయిన తరువాత పార్శ్వపల్పు నొప్పికి దారి తీసింది. ఈ నొప్పిని కనిపెట్టిన దేవుడెత గొప్పవేదనా యంత్ర నిర్మాత! చాలా తమాషా నొప్పి వేళకు వస్తుంది వేళకు పోతుంది. వంశపారంపర్యాలిటీతో దానికి మించిన రోగం మరొక్కటి లేదు. కరువు కాలపు గజదొంగలాగా చెప్పి మరీ రాదానుదోచుకుంటుంది. ఉదయం నుంచి సూర్యునితో ప్రారంభించి కరకరా ప్రొద్దు ఎక్కిన కొద్దీ ఎక్కువ తుంది. సూర్యుడు తూర్పున ఉదయించి పడమట అస్తమించుతాడు. ఈ వేదనా సూర్యుడు ఒకే పార్శ్వపు ఉదయాద్రిని ఉదయించి అదే పార్శ్వపు పశ్చిమాద్రిని అస్తమించుతాడు. భగీరథమూర్తి చాలా రెట్టుగల మనిషి. లోపల ఎన్ని ఈతి బాధలున్నా పైకి ఏమీ కనిపించవు. కాని యీ నొప్పితో అతను మామూలు మనిషిగా కనిపించ వలెనను కున్న నిర్వప్రయత్నాలు వ్యర్థమైనవి. ఎవరైనా మాట్లాడ డానికి వచ్చినప్పుడు ముఖాన్ని చేయిదాటు చేసుకొని ఏవో హాలు గుమాటలు మాట్లాడి చకచకా లోపలికి వెళ్లిపోయేవాడు. కాని అతని ఎడమకన్ను నుంచి కారుతున్న కన్నీరు వాళ్లకు అతని బాధను చెప్పకుండానే చెప్పేవి వాళ్లు మాట్లాడి క్రిందకు దిగి వస్తూ క్రింద తిరుగుతున్న జూలీని అడిగే వాళ్లు 'ఏమిటి మీనాన్నగారు అలా ఉన్నారు' అని. 'మా నాన్నకు పార్శ్వపు నొప్పి వచ్చింది' ఆ అమ్మాయి చెప్పేది. వాళ్లు పోతూ పోతూ రంగవతి గారు ఉన్న దొడ్డిలో ఇలాంటి నొప్పులు ఒక లెక్కా అనే వాళ్లు. ఈ మాటలు భగీరథమూర్తి చెవుల్లో కూడా పడుతూ ఉండేవి. కాని అతను ఏ విధంగానూ నాటు మందులు వాడదలచుకోలేదు. తన దగ్గరున్న మందులన్నీ వాడుకున్నాడు, కాని నొప్పి తగ్గలేదు. ఈ బాధను చూచిన వాళ్లు రంగవతి చెవిలో కూడా వేశారు. రంగవతి వాళ్ళ దగ్గరా వీళ్ల దగ్గరా అన్నాడట 'దాన్ని నేనైతే రెండు నిమిషాల్లోనే పోగొట్టి వేస్తాను' 'పోగొట్టి వేస్తే వెళ్లి మందివ్వరాదూ పాపం బాధపడుతున్నాడట కొడుకు' అన్నది మహా దేవమ్మ. 'తన్నొండొళా దాన్ని పిలవని వాళ్లకు మందిచ్చి రమ్మంటుంది' అని రయ్యిన లేచాడు రంగపతి. మళ్లీ తనలో అనుకున్నట్లు మెల్లగా అన్నాడు. 'మన మందులు నచ్చుతాయా వాడికి, మనమందులు పనికొచ్చేవాడు ఆ ముష్టి నొప్పిని ఇన్ని రోజులు అట్టిపెట్టుకుంటాడా! నేను పోనే పోను' రంగపతి మాటలు కూడా భగీరథమూర్తి చెవుల వరకు ప్రాకినయి. తను తక్కువ తిన్నాడా ఏమిటి? ఆయుర్వేద మందులు లేకపోతే దేశం గొడ్డుబోయిందా! ఇంగ్లీషు వైద్యం లేకపోతే రేపు ఇంగ్లీషు చదువుకొని రోగాన బడే వాళ్ల గతి ఏంకావాలి? చూస్తాను ఈ నొప్పి ఎంత! దీని జాహతు ఎంత? భగీరథమూర్తి మధ్యాహ్నం బండికే ఒంగోలు వెళ్లాడు. అక్కడ డా॥ డేవిడ్‌ను కలుసుకున్నాడు. 'ఈ నొప్పిని మీరు రెండు నిముషాల్లో తీసివెయ్యాలి. ఇది మామూలు నొప్పిగాదు చాలా పట్టుదలతో కూడిన నొప్పి. ఈ నొప్పికి నేను కేవలం ఫిజికల్ గానే బాధపడటం లేదు. మెంటల్ గాను సైకలాజికల్ గానూ కూడా బాధ పడుతున్నాను దీన్ని మాచిన్నాన్న చిట్కావైద్యంతో రెండు నిముషాల్లోనే నయం చేస్తాడు. ఆయన నయం చేశాడో ఇంగ్లీషు వైద్యాన్ని ఇక దేవుడు రక్షించుగాక" డేవిడ్‌కు ఈ పార్శ్వపు నొప్పి కూడా ఒక రోగమేనా అన్న బర్వాసా ఉంది. అతడు జ్వర, చేస్టర్, ఎజ్జిమా, పాతకడుపు మంటలు మొదలైన గొప్ప గొప్ప రోగాలను నయం చేశాడు. తలనుదుటిని నొక్కిచూచి ఇదెంతా రెండు నిమిషాల్లో పోతుంది అంటూ సిరంజి తెచ్చి ఇంజెక్షను ఇచ్చాడు. నొప్పి పోవడంలో ఎవరికీ ఏమీ సందేహం లేదు ఇద్దరూ ఏవేవో కులాసా కబుర్లు చెప్పుకున్నారు. నొప్పిరాదనే మొండి ధైర్యంతో భగీరథమూర్తి ఆయుర్వేద వైద్యాన్ని తిట్టి టాపిక్కు ఎత్తుకున్నాడు. కాని తీరా చూస్తుంటే నొప్పి తగ్గుతున్న సూచనలు కానరావడం లేదు. పోను పోను ఎక్కువవుతుంది. డేవిడ్ వంక చూచి నొప్పి తగ్గలేదు ఇంజెక్షనుకు అన్నాడు మూర్తి. డేవిడ్ తడుముకోకుండా ఇండియా రోగాలింతేన డీ తగ్గి చావ్వు అన్నాడు. డేవిడ్ అనుభవజ్ఞుడు. అతని వృత్తి నైపుణ్యం ఎలా ఉన్నా డాక్టరుకు కావలసిన ఆర్టు అతనిలో పుష్కలంగా ఉంది. అతని మాట మీద మూర్తి కూడా ఇంజెక్షనులో ఏమీ తప్పులేదు, అసలు రోగంలోనే ఉంది ఈ తప్పంతా అని సమాధాన పడ్డాడు. కాని నొప్పి, రానురాను తీవ్ర మౌతుంది. డేవిడ్ అన్నాడు "అదేమీ లేదండి, కొంచెం మిరియాలు పాలల్లో వేసుకు తాగండి. కొంతి పట్టుకూడా వేసుకుంటే ఇంకా మంచిది" డేవిడ్ తెల్లదొరకాదు గదా! మతం మార్చు డాక్టరు. అతనికి కొంతి మిరియాలన్న పేర్లు బొత్తిగా తెలియకుండా లేవు. డేవిడ్ కొంతి పేరు ఎత్తడం భగీరథమూర్తికి ఏమీ బాగోలేదు. మళ్ళీ ఆయుర్వేదం మాటేఎత్తుతున్నారే అన్నాడు మూర్తి. "ఆయుర్వేదం కాదండి, గృహ వైద్యం మాటంటున్నాను". మూర్తి తెలివితేటలు ఇక్కడ ఏమీ పని చేయలేదు. ఇప్పుడు డేవిడ్‌ను ఏమైనా అంటే తాము చేర్చుకున్న చదువును, విజ్ఞానాన్ని అనుకోవడమే అవుతుంది. అతనికి ఏమీతోచలేదు. నొప్పి తగ్గలేదని దొడ్డిలోకి వెళ్లడం కూడా అతనికి బాగోలేదు. ఒక ఉపాయం ఆలోచించాడు, సాయంకాలం నాలుగు గంటలకు ఇంటికివచ్చి నొప్పి లేదు పోయిందని చెప్పాడు కాని మధ్యాహ్నం 12 నుంచి మళ్ళీ రేపు ఉదయం 7 గంటలవరకు ఎన్ని అబద్ధాలైనా ఆడవచ్చు, కాని ఈ అబద్ధాలు తెల్ల వారేవరకే గదా!

(ఇంకావుంది)

బోధన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో యువకుని మృత కళేబరం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, నవంబర్ 9

బోధన్ పోలీస్‌స్టేషన్ దగ్గర యీ నెల 3వ తేదీ ఉదయం ఒక యువకుని మృతకళేబరం కనిపించింది. ఈ ముస్లిమ్ యువకుడు సమీపంలో గల పెంటగ్రామస్తుడని తెలుస్తోంది. వడ్రంగిపనిచేసుకోవడానికి రెండు రోజుల క్రితం బోధన్ వచ్చాడు. పంచనామా అనంతరం కళేబరాన్ని బోధన్ ఆసుపత్రికి పంపి శవ పంచాయతీ చేయించారు. పోలీసు వారు కేసు రిజిస్టరుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

శుక్రావలోకనం

(4 వ పేజీ తరువాయి)

"నేను" అని భావిస్తాయి. ముక్కత్రాటితో మొత్తం వలచని (గాలి) పదార్థంతో గట్టి బంధమున్నా, ఆ చెత్తంతా కలిపి "నేను" అనుకుంటారు.

పాపం! ఇతనికి "నేను" ప్రత్యేకం అనుకోవడం, ఆ డైరెక్ట్ కనెక్షన్ పై ఆధారపడిం దన్నమాట! ఈ డైరెక్ట్ (కేంద్ర నాడీమండలం) కనెక్షన్, చిన్న ముక్కలో అడుగు అడుగున్నర మొదలుకొని, అతి పెద్దముక్కలో 7,7 1/2 అడుగుల వరకుండవచ్చును. ఎంతయినా వుండనీ ఎంతవరకు ఈ డైరెక్ట్ కనెక్షన్ వుంటే అంతవరకు "నేను" వేరు అన్నట్టుగా వ్యవహరిస్తుంటుంది, తనకు తెలియని కార్యకారణాల నన్నిటిని "దేవుని" పై తోస్తుంది, ఆ దేవుడు ఇలా ఉన్నాడని ఒక ముక్కా, అలా వున్నాడని మరొక ముక్కాపొట్లాడి ఒక ముక్కను మరొకముక్క సరుకొట్టుకొంటుంది. కార్యకారణాల రేంజికి వెళిగేకొద్దీ, "దేవుని రేంజి" తగ్గిపోతున్నది. ఆ "దేవుని" దెరుకు ఎతవున్నా తన డైరెక్ట్ కనెక్షన్ రేంజి సంబంధించిన ప్యార్థానికి సంబంధించి నంతమట్టుకు తాను చెడడానికి మరొక ముక్కను చెడగొట్టడానికి వెనుదీయదు.

బెడిసి కొట్టిన ఆదర్శాలు

(4 వ పేజీ తరువాయి)

నిలబెట్టారు....యింకా మీ కోపం తీరకపోతే కొట్టండి నన్ను తిట్టండి!....అంతే గాని .... కీడెంచి దుర్ధమయినందువల్ల మాటలు రాలేదు సుగుణకు, క్షమించాలండి!....'

'అమ్మ పడుస్తున్నది హాన్నా! ఎత్తుకోవేం! నేను పడితే, ఎత్తుకుంటావుగా అన్నది పాప.

రాజు పాపను ఎత్తుకుని హృదయానికి హత్తుకున్నాడు.! అవునమ్మానిజమే కాని పెద్దవాళ్ళను ఎత్తుకో కూడదు! నోటితో 'క్షమించాను' అంటేపరిపోతుంది తెలుసా!' అన్నాడు.

'బాబుగారూ! యివిగో తమరుపైపు చెయ్యమన్న 'కాగితాలు' గుమాస్తా నరసయ్యగారు లోపలికి వచ్చారు.

'నిజంగా మీరు తండ్రి లాంటి వారు నరసయ్యగారూ! అన్నాడు రాజు సజ్జనయనాలతో.

నరసయ్యగారి కళ్ళు సంతృప్తితో మెరిసినాయి.

గుంటూరుమున్సిపల్ ఎన్నికలలో సిటిజన్స్ ఫ్రంట్‌కు మెజారిటీ

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, నవంబర్ 9

గుంటూరు పురపాలక సంఘానికి సభ్యత్వ స్థానాలకు ఈ నెల 6 న జరిగిన ఎన్నికలలో పోటీచేసిన సిటిజన్స్ ఫ్రంట్ అభ్యర్థులకు 20 స్థానాలు, కమ్యూనిస్టు పార్టీ బలపరచిన ప్రజా సమితి అభ్యర్థులకు 11 స్థానాలు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీచేసిన అభ్యర్థులకు 5 స్థానాలు లభించాయి. పట్టణంలోని ఆయా వార్డులలో జరిగిన ఎన్నికలలో ఈ క్రింది అభ్యర్థులు గెలుపొందినట్లు మున్సిపల్ ఎన్నికోద్యోగి ప్రకటించారు. ఎన్నికైన అభ్యర్థుల పేర్లు ఇవి:

16 వ వార్డు-శ్రీ కె. జోషి (ప్రజా సమితి, 17 వ వార్డు శ్రీ కె వెంకటేశ్వర రెడ్డి, (సిటిజన్స్ ఫ్రంట్) 18 వ వార్డు శ్రీ వె కట్టారావు (సిటిజన్సు ఫ్రంట్) 19 వ వార్డు శ్రీ కె. మల్లయ్య లింగం, (ప్రజా సమితి) 20 వ వార్డు శ్రీ హసన్ ఖాన్ (సిటిజన్స్ ఫ్రంట్) 21 వ వార్డు శ్రీ ఎం. పలాం (సిటిజన్స్ ఫ్రంట్) 22 వ వార్డు శ్రీ కె. నాగయ్య (ప్రజాసమితి) 23 వ వార్డు శ్రీ మహ్మద్ మూసా (సిటిజన్స్ ఫ్రంట్) 24 వ వార్డు శ్రీ వహీదుద్దీన్ అహ్మద్ (ప్రజా సమితి) 25వ వార్డు శ్రీ టి. కోటేశ్వరరావు (ఇండిపెండెంట్) 26 వ వార్డు శ్రీ ఆర్. వి. సుబ్బారావు (ఇండిపెండెంట్ -జనరల్ శ్రీ మతిపి అనసూయమ్మ (ఇండిపెండెంట్ రిజర్వు) 27 వ వార్డు శ్రీ పి. వీరవెంకటరత్నం (సిటిజన్స్ ఫ్రంట్) 28 వ వార్డు శ్రీ వి. జగన్మోహన రావు పోటీలేకుండా ఎన్నికైన సిటిజన్స్ ఫ్రంట్ అభ్యర్థి) 29 వ వార్డు శ్రీ వె. తిరుపతయ్య (సిటిజన్సు ఫ్రంట్) 30 వ వార్డు శ్రీ ఎ. చిన వెంకటస్వామి (ఇండిపెండెంట్) 31 వ వార్డు శ్రీ పి. సీతారామయ్య (సిటిజన్స్ ఫ్రంట్) 32 వ వార్డు శ్రీ కె. వెంకటేశ్వర్లు (ప్రజా సమితి)

పచ్చేఏడాది ఆర్.టి.సి.కి అదనంగా 300బస్సులు

ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రామారావు ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 9 ఎ.ఎస్.ఎస్.

క్రమశిక్షణతో మెలగుతూ, ప్రయాణీకులతో వ్యవహరించేటప్పుడు అత్యంత నిగ్రహం ప్రదర్శించవలసినదిగా ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వి. పి. రామారావు ఆర్. టి. సి. సిబ్బందిని నేడు ఉద్బోధించారు.

ఏ వృత్తిలోనైనా కొన్ని చిక్కులు ఉండక తప్పవని, అదేవిధంగా ఈశాఖలో కూడా కండక్టర్లు, డ్రైవర్లు కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘం తెలంగాణశాఖ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రామారావు పై విధంగా అన్నారు.

విజయవాడలో వచ్చేసంవత్సరం పెద్ద వర్క్‌షాపు ఏర్పాటు చేస్తారనీ, ఆ తర్వాత కడపలో మరొక వర్క్‌షాపు ఏర్పాటు చేస్తారని శ్రీ రామారావు ప్రకటించారు. ఆర్. టి. సి. లో ఇప్పుడు మొత్తం 1,900 బస్సులు కలవనీ, వచ్చే ఏడాదికి ఈ సంఖ్య 2,200 కు పెరుగుతుందని ఆయన తెలిపారు.

ఇతర డివిజన్లకంటె తెలంగాణా డివిజన్‌లో లాభాలు వస్తున్నవనీ, అయితే అక్రమాలను కనుగొన్న సంఘటనలు కూడా ఉన్నాయని శ్రీ రామారావు చెప్పాడు.

శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు ఆర్. టి. సి. కార్మిక సంఘాధ్యక్షుడు అయిన శ్రీ మక్దూమ్‌మొహియుద్దీన్ మాట్లాడుతూ, కరువుభత్యం హెచ్చింపు కోరుతూ ఆర్. టి. సి. ఉద్యోగులతోనేవో కార్మికులందరు అందోళన జరపడానికి నిశ్చయించారని తెలియ చేసారు మోటారుబండ్ల పన్ను హెచ్చింపు ఫలితంగా ఆర్ టి. సి.కి నష్టం వస్తున్నదని ఆయన అన్నారు.

గత మంగళవారంనాడు నగరంలో ఆర్. టి. సి. డ్రైవర్లు, కండక్టరు సమ్మె విషయం ప్రస్తావించి, లోగడ ఇట్టి సంఘటనలు అనేకం జరిగాయని చెబుతూ, ఆర్. టి. సి. ఉద్యోగులు, ప్రయాణీకులు కూడా నిగ్రహంతో వ్యవహరించాలని అన్నారు.

చిత్రపరిశ్రమ పూర్వచరిత్ర

(4వ పేజీ తరువాయి)

పలుకుబడి పెంచింది. తరువాతనే రోల్ ఫిలిం కూడి కనిపెట్టబడింది. ఈ పద్ధతిలో ఫోటోలు తీయడం అతి సులభంగా ఉండడంచేత ప్రజలలో ఎక్కువ ప్రచారం కలిగింది. క్రమంగా ఇదొక పరిశ్రమగా రూపొందింది.

సినిమెటోగ్రఫీ:

ప్రిస్క్రిగిస్ లూమెరీ బ్రదర్స్ పేర్లు సినిమెటోగ్రఫీ పుట్టుకతో సన్నిహిత సంబంధగా వస్తున్నాయి. కాని వీరికంటె ముందుగానే సినిమెటోగ్రఫీవిధానమును కనిపెట్టినవాడు జూల్సు ఎటిన్ మేరి అనే ఫ్రెంచి శారీరకవిజ్ఞాన శాస్త్రజ్ఞుడు. అతడే లూమెరీ బ్రదర్స్‌కు తన పరిశోధనలనుగూర్చి తెలియచేసి, దాన్ని వ్యాపార పద్ధతిలో అభివృద్ధి చేయటానికి తగిన సలహాలనుకూడ ఇచ్చినట్లు 'అమిస్ డి జూర్స్‌మేరీ' అనే పురాతన ఫ్రెంచి చరిత్రలో తెలుపబడివుంది.

జూల్సుమేరీ గొప్ప విజ్ఞాన శాస్త్రజ్ఞుడు; పరిశోధకుడు. మానవ శారీరక శాస్త్రంలో ఇతడు అనేక విషయాలను కనిపెట్టి అనేక పరిశోధనలను చేసి ఖ్యాతి పొందిన వాడు. రక్తము, కండరములు కవలికి మొదలైన వాటిని గుర్తించటానికి తగినట్లుగా స్పిగ్మోగ్రాఫ్ మ్యోగ్రాఫ్‌లను కనిపెట్టినవాడితడే శారీరక సంబంధ విషయాలను పరిశోధించటంలో అతడు నిర్మించు కున్న యంత్రసాధనలలో జరిగిన పరిశోధనల ఫలితంగానే సినిమెటోగ్రఫీ ఉద్భవించిందని చెప్పాలి. గుఱ్ఱం పరుగెత్తుతున్నప్పుడు దాని నడకను కాగితంపై గుర్తించటానికి క్రోనోగ్రఫీ పద్ధతిని ఇతడు కనిపెట్టాడు. దాని అాలూకు బొమ్మలు, రచనలు, అప్పటి కాలిఫోర్నియా గవర్నరు చేతిలో పడి వుండాలి. అతడు వాటిని సర్వే డిపార్టుమెంటులోని ఫొటోగ్రఫీ శాఖలో పని చేస్తుండిన మోబ్రిడ్జి అనే అతనిచ్చి 24పరిశోధనలుసాగించమనిఅజ్ఞాపించారు ఇతడు కెమెరానుపయోగించి, గుఱ్ఱం పరుగును అనేక స్నాప్‌షాట్లుగాతీసి పరిశోధనలు సాగించాడు.

1881 సం॥ లో మోబ్రిడ్జి పారిస్‌లోని మేరీ లేమెరేటరీలో ఉపన్యసించాడు.

ఆ సందర్భంలో జూల్సాక్సిస్కోప్ లేక మేజిక్ డ్రమ్ అనే యంత్రసహాయంతో వరుసక్రమంలో కొన్ని మూవీ చిత్రాలను చూపించాడు. మేరీ ఈయంత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించి తాను సాగించదలచిన పిట్టలగమన పరిశోధనలకు ఉపయోగించదని తెలుసుకున్నాడు. తన పరిశోధనల కొరకు అతడు రైఫిల్ కెమెరాను కనిపెట్టాడు. ఇది చిన్న తుపాకీ ఆకారంలో వుంటుంది. కనుకనే దాని పేరు. దీనిసహాయంతో గంటకు 24 ఫొటోలు తీయవచ్చు. మానవ శరీరంలోని వివిధ చలనములను గుర్తించి పరిశోధించుటకై మేరీ అనేక విధాలైన ఫొటో పద్ధతుల నుపయోగించాడు. ఒకప్లేటుమీద వివిధ గమనాలను ఫోటో తీయడం ఒకపద్ధతి ఈ పద్ధతి నిస్సుడు అయా సందర్భాలలో విజయవంతంగా సినిమాలలో ఉపయోగిస్తున్నారు. కాని ఆ కాలంలో ఒక బొమ్మపై మరొక బొమ్మవడి ఫోటోచెడిపోయేది అందుచేత మేరీ సినిమెటోగ్రాఫ్ కెమెరాను కనిపెట్టాడు దీనిసహాయంతో అతడు రకరకాలబొమ్మలుతీసి 1890లో అతడేనిర్మించిన ప్రొజెక్టరు సహాయంతో వరుసక్రమంలో చూపించాడు. అతడు మరణించటానికి కొద్దికాలం ముందుగానే తనపేరుతో ఒక సినిమెటోగ్రాఫ్ ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించాడు. అతని మరణానంతరం అతనిసహచరులు అతడుకనిపెట్టిన సూత్రాలపై పరిశోధనలు సాగించి కృతకృత్యులైనారు. ఈపరిశోధనలఫలితంగాకని పిట్టబడిన యంత్రసాధనలు ప్రస్తుతఫిలిం పరిశ్రమలో అత్యధికంగా ఉపయోగింపబడుతున్నాయి.

నగరానికిసంత్ ఫతేసింగ్ రాక

హైదరాబాద్, నవంబర్ 8

పంజాబీసూబా సిద్ధించటానికి తీసుకోవలసిన భావిచర్యల గురించి. అత్యవసర పరిస్థితి అనంతరం పరిశీలిస్తామని సిక్కుల నాయకులు సంత్‌ఫతేసింగ్ నేడిక్కడ తెలియజేశారు.

"ప్రస్తుతం, అత్యవసరపరిస్థితి అమలులో వున్నకాలంలో, ప్రజలలో వివిధ వర్గాలవారిని కలుసుకొని పంజాబీసూబా కోర్కెలో వున్న న్యాయాన్ని గూర్చి వారికివివరిస్తామని పత్రికాప్రతినిధులతో ఆయన అన్నారు

మైసూరు రాష్ట్రంలోని ఫీదర్ నుంచి కారులో ఆయనయిక్కడకువచ్చి, రాత్రి పంజాబుకు బయలుదేరి వెళ్ళారు.

సంత్ ఫతేసింగ్ యిక్కడ వున్నకొద్దీ సేపట్లోను, కేంద్ర గురుద్వారాను సందర్శించి, అక్కడ జేరిన సిక్కులనుద్దేశించి ప్రసంగించారు. పంజాబీ సూబా కోర్కె, కుల సంబంధమైన కోర్కెకాదని ఆయన అన్నారు. సిక్కులరాష్ట్రాన్ని మేంకోరటంలేదు కేవలం భాషాప్రాతిపదిక మీదనే ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నాం.

మహారాష్ట్రలో ముఖ్యమంత్రి, బెంగాల్‌లో బెంగాలీ పొందిన స్థానాన్నే పంజాబ్‌లో పంజాబీ భాష కూడా పొందాలని మేం కోరుతున్నాం అని ఆయన అన్నారు.

మన రాష్ట్ర భాషైన హిందీని వ్యతిరేకించటానికి పంజాబీ సూబాను కోరటం లేదని కూడా ఆయన అన్నారు.

అమృతసర్ లోని స్వర్ణ దేవాలయపు మత సంబంధమైన కార్యక్రమాలను ప్రసారం చెయ్యటానికి అమృతసర్ లో ఒక రేడియో ప్రసార కేంద్రాన్ని నెలకొల్పాలని పంజాబీ గురుద్వారా చట్టాన్ని దేశంఅంతటా వర్తింపచెయ్యాలని, గురుద్